క్లుప్తంగా

ఘనంగా ప్రత్యంగిరా హోమం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం లోని ఆదిపరాశక్తి ప్రత్యంగిరా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, మూలమంత్ర జపం అనంతరం హోమం నిర్వహించారు. ఆలయ ధర్మాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఇక్కడ ఎండుమిర్చితో హోమం నిర్వహించామని, ఈ హోమం వల్ల కోరికలు నెరవేరటంతోపాటు, దోషాలు తొలగిపోతాయన్నారు.ఇందులో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారన్నారు.

నేటి నుంచి ఎల్‌బీనగర్-జేబీఎస్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సు సేవలు



హయత్‌నగర్: ఎల్‌బీనగర్- జూబ్లీ బస్‌స్టేషన్ (జేబీఎస్) రూట్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రద్దీ సమయాల్లో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ నాన్‌స్టాప్ బస్సు సర్వీసు(90ఎల్) సేవలను సోమవారం ఉదయం నుంచి ప్రారంభిస్తామని హైదరాబాద్ రీజినల్ మేనేజర్ బి.వరప్రసాద్, డీఎం శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 5.10 నుంచి 6.30 వరకు ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుందన్నారు. హయత్‌నగర్-2 డిపో, బండ్లగూడ డిపోల నుంచి 6 మెట్రో బస్సులు ఈ రూట్‌లో నడుపుతామన్నారు. టికెట్ ధర కేవలం రూ.40 మాత్రమేనని, బస్ పాస్‌లు చెల్లవని వారు స్పష్టం చేశారు.

టీపీయూఎస్ రాష్ట్ర కార్యదర్శిగా జార్జిపాల్



జార్జిపాల్‌కు నియామకపత్రం అందజేస్తున్న మంత్రి సబితారెడ్డి

చంపాపేట: తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘ రాష్ట్ర కార్యదర్శిగా చంపాపేటకు చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయుడు జార్జి పాల్ నియమితయ్యారు. ఈ మేరకు రాష్ట్ర సంఘ అధ్యక్షుడు అజయ్ కార్తీక్ ఉత్తర్వులు జారీ చేసి ఆదివారం చంపాపేటలో జరిగిన ఓ కర్యక్రమంలో విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం రాములు, సంఘ సభ్యులు సాయికుమార్, రాజేష్ పాల్గొన్నారు.

పేద విద్యార్థికి కృత్రిమ కాలు అందజేత



కృత్రిమ కాలును అందజేస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: శ్రీభవానీ దివ్యాంగుల సేవా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కందికంటి వెంకన్న ఆధ్వర్యంలో ఆదివారం పేద విద్యార్థికి ఉచితంగా కృత్రిమ కాలును అందజేశారు. ఈ కార్యక్రమానికి మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ, దివ్యాంగులకు కృత్రిమ కాలును తయారు చేసి ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేకేఎల్ గౌడ్, నర్సింహ, కోటయ్య, సుధాకర్, భాస్కర్, సంతోష్, ధనమ్మ పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర విశ్వకర్మ సెల్ కో కన్వీనర్‌గా జగన్నాథం



డాక్టర్ లక్ష్మణ్‌తో కొలె జగన్నాథం

ఎల్‌బీనగర్: బీజేపీ రాష్ట్ర విశ్వకర్మ సెల్ కో కన్వీనర్‌గా బీఎన్‌రెడ్డి కాలనీకి చెందిన కొలె జగన్నాథం నియమితులయ్యారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ చేతుల మీదుగా జగన్నాథం నియామక పత్రాన్ని అందుకున్నాడు. పార్టీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్, విశ్వకర్మ సెల్ రాష్ట్ర బ్రహ్మాచారి, సభ్యులు గోవర్ధన్, చెన్నయ్య చారి, రవికిరణ్, మహేష్ పాల్గొన్నారు.

ఓటు హక్కుపై ముమ్మర ప్రచారం



ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు



అధికారులకు ఓటరు నమోదుపై సూచనలు ఇస్తున్న సర్కిల్-6 డీసీ జయంత్

- రద్దీ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు
- ఈ నెల 26, 27 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం
- తప్పొప్పుల సవరణకూ అవకాశం

చాదర్‌ఘాట్: అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో అర్హులకు ఓటు హక్కు నమోదు చేసుకునేలా ఎన్నికల సంఘం ఓటరు అవగాహన కార్యక్రమాలు ముమ్మరం చేశాయి. ఓటు నమోదుతో పాటు జాబితాలో మార్పులు చేర్పులు చేసుకునేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

- ఇటీవల నిర్వహించిన ప్రత్యేక ఓటరు శిబిరానికి మంచి స్పందన లభించింది.
- మలక్‌పేట సర్కిల్-6లో 1015 మంది అర్హులైన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకున్నారు.
- యువతకు ప్రాధాన్యం ఇస్తూ ఈనెల 26,27 తేదీల్లో మళ్లీ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఓటు నమోదుతో పాటు ఇప్పటికే ఓటు ఉన్న వారు కార్డులో తమ చిరునామా మార్పు, చేర్పుతో పాటు తప్పొప్పుల సవరణకు అవకాశం కల్పిస్తారు.
- ఈ రెండు రోజులూ నియోజకవర్గ పరిధిలోని 320 పోలింగ్ కేంద్రాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు బీఎల్‌ఓలు అందుబాటులో ఉంటారు.
- 2023 అక్టోబర్ 1 తేదీ నాటికి 18 ఏళ్ల నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చింది.
- ఇప్పటి వరకు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోని వారికి ఫారం-6, ఇతర ప్రాంతానికి శాశ్వతంగా వెళ్లిన వారు ఫారం-7, జాబితాలో పేరు ఉండి సెల్‌ఫోన్ నంబర్, ఇంటి నంబర్, తల్లిదండ్రుల పేర్లతో పాటు తప్పొప్పులను సరి చేసుకునేందుకు ఫారం-8 బీఎల్‌ఓ వద్ద అందుబాటులో ఉంటాయని ఎన్నికల అధికారులు వెల్లడించారు.
- నమోదుకు వెళ్లేవారు తమ వెంట ఓ పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, ఆధార్‌కార్డ్ తప్పనిసరిగా తీసుకెళ్లాల్సి ఉంటుంది.

సెప్టెంబర్‌లో మరోసారి...

- సెప్టెంబర్ 2, 3 తేదీలలో ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తారు. ఈశిబిరాలలో ఓటరు జాబితాను పరిశీలించుకొని తమ పేరు ఉందా లేదా అనేది చూసుకోవచ్చు.
- ఏదైనా కారణంతో పేరు నమోదు కాకాపోతే వెంటనే దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం వచ్చిన దరఖాస్తులు పరిశీలించిన తర్వాత అక్టోబర్ 4న ఓటు తుదిజాబితా విడుదల చేస్తారు.

అవగాహన కార్యక్రమాలు

- కొంతకాలంగా మలక్‌పేట నియోజకవర్గ పరిధిలోని ఆరు డివిజన్లలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.
- ఆన్‌లైన్‌లో ఓటు ఎలా చేసుకోవాలో అవగాహన కలిగిస్తున్నారు. పార్కులు, రద్దీ ప్రాంతాలు, బస్టాండ్‌లలో ఈ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రక్రియ కొంతకాలం కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

ఇసుక లారీల అడ్డా ఏర్పాటుకు స్థల పరిశీలన

మన్సూరాబాద్: ఆటోనగర్ పారిశ్రామికవాడలోని టీఎస్‌ఐఐసీ స్థలంలో ఇసుక లారీల అడ్డా ఏర్పాటు చేసేందుకు ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, టీఎస్‌ఐఐసీ ఎండీ నర్సింహారెడ్డితో కలిసి ఆదివారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆటోనగర్‌లోని జాతీయ రహదారి పక్కన ఉన్న ఇసుక లారీల అడ్డాతో సుమారు 15 కాలనీల ప్రజలు 15 ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. లారీల అడ్డా ఏర్పాటుకు టీఎస్‌ఐఐసీలో ఉన్న సుమారు 11 ఎకరాల స్థలం అనువుగా ఉంటుందా? లేక అడ్డాను ఔటర్‌రింగ్‌రోడ్డుకు తరలించాలా అనే అంశంపై పరిశీలన చేస్తున్నామన్నారు. జాతీయ రహదారి పక్కన ఇసుకలారీలు ఆగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అతి త్వరలోనే ఇక్కడి ఇసుకలారీల అడ్డాను వేరే చోటికి తరలిస్తామని, కొత్త అడ్డాలో తాగునీరు, టాయిలెట్లు, విశ్రాంతి గదులు వంటి మౌలిక వసతులన్నీ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఐలా మేనేజర్ రవి, మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు పోచబోయిన జగదీష్‌యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్‌రెడ్డి, రుద్రయాదగిరి, కన్నా మహేష్ పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, టీఎస్‌ఐఐసీ ఎండీ నర్సింహారెడ్డి

ఎల్‌బీనగర్‌లో కాషాయ జెండా ఎగురవేయాలి



ఎమ్మెల్యే ప్రవాస్ వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న సామ రంగారెడ్డి

మన్సూరాబాద్: బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేసి ఎల్‌బీనగర్‌లో కాషాయ జెండాను ఎగురవేయాలని బీజేపీ కర్ణాటక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ రవికుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రవాస్ వర్క్‌షాప్‌ను ఆదివారం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రవికుమార్ రాష్ట్ర నాయకులు, జిల్లా ఆఫీస్ బేరర్లు, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులతో సమావేశమై ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. నాయకులంతా నమో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో పార్టీ పనితీరును తెలుసుకుని సూచనలు, సలహాలు ఇచ్చారు. బీజేవైఎం కమిటీతో సమావేశమై నియోజకవర్గంలో నిర్వహిస్తున్న వాల్ పెయింటింగ్ అభియాన్ గురించి తెలుసుకున్నారు. ఎల్‌బీనగర్‌లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, వంగ మధుసూదన్‌రెడ్డి, రంగ నర్సింహగుప్తా, కళ్లెం నవజీవన్‌రెడ్డి, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, పవన్‌కుమార్, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చింతల సురేందర్‌యాదవ్, బండారి భాస్కర్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం: జక్కిడి

హస్తినాపురం: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని ఎల్‌బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన హస్తినాపురం డివిజన్‌లోని నందనవనం, వాంబే కాలనీల్లో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఎక్కడాలేని అభివృద్ధి చేసినట్టు ప్రచారం చేసుకుంటున్నారని, వర్షం వచ్చినప్పుడు హస్తినాపురంలోని కాలనీలు ముంపునకు గురై ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూస్తే ఆయన చేసిన అభివృద్ధి ఏమిటో తెలుస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి.శశిధర్‌రెడ్డి, సతీష్‌గౌడ్, సాయిరాం రెడ్డి, నర్సింహ, మహేశ్, కృష్ణ, శ్రీనునాయక్, లలితగౌడ్, రమేశ్‌నాయక్, గోపాల్‌నాయక్, రాజు, శ్రీను, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



నందనవనంలో పర్యటిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

పోలీసులపై చర్యలు తీసుకోవాలి: కూనమనేని

హస్తినాపురం: అర్ధరాత్రి ఒంటరిగా ఉన్న గిరిజన మహిళను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి అకారణంగా తీవ్రంగా కొట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు 15 రాత్రి పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడిన లక్ష్మిని ఆదివారం హస్తినాపురంలోని శ్యాం ఆసుపత్రిలో పరామర్శించారు. ఏ తప్పు చేయని గిరిజన మహిళను ఎందుకు అరెస్ట్ చేశారో చెప్పాలన్నారు. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం రూ.20 లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, పిల్లల చదువుకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన

దిల్‌సుఖ్‌నగర్: తమను పర్మనెంట్ చేయాలని కోరుతూ పారిశుద్ధ్య కార్మికులు సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయం ముందు చేపట్టిన ఆందోళన ఆదివారం మూడవ రోజుకు చేరింది. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి తదితరులు కార్మికులను కలిసి సంఘీభావవం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



కార్మికులకు మద్దతు తెలుపుతున్న నాయకులు

మారుతీనగర్ నూతన అధ్యక్షుడిగా రమేష్‌కుమార్



నూతన అధ్యక్షుడితో కాలనీవాసులు

చంపాపేట: డివిజన్ పరిధిలోని మారుతీనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఎన్నికల అధికారి ధర్మపురి పురుషోత్తం సమక్షంలో కాలనీ సంక్షేమ సంఘం భవనంలో బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 421 ఓట్లు పోల్ అయ్యాయి. వీటిలో 214 మణికొండ రమేష్‌కు రాగా, సుధాకర్‌రెడ్డికి 203, లలితారెడ్డికి 11 ఓట్లు వచ్చాయి. అత్యధికంగా ఓట్లు కైవసం చేసుకున్న రమేష్ విజయం సాధించినట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ...మాజీ కార్యవర్గ సభ్యుల సహాయ సహకారాలతో కాలనీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. త్వరలో పూర్తి స్థాయి కార్యవర్గ సభ్యులను ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షమ సంఘం మాజీ కార్యవర్గ సభ్యులు రఘునందన్‌రెడ్డి, నర్సింహచారి, జనార్దన్‌రెడ్డి, ఐజాఫ్రాన్ ఆనంద్, సదాశివుడు, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, కృష్ణ, రవీందర్ పాల్గొన్నారు.

డబుల్ ఇంజిన్ సర్కార్‌ను కోరుకుంటున్నారు

- కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే రవి సుబ్రహ్మణ్యం



మాట్లాడుతున్న రవి సుబ్రహ్మణ్యం

దిల్‌సుఖ్‌నగర్: దేశంలో, రాష్ట్రంలో వచ్చే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాలు ఏర్పడతాయని, తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని బీజేపీ కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే రవి సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం ఆర్‌కేపురం డివిజన్ బీజేపీ కార్యాలయంలో మహేశ్వరం మండల, నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రవి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, దేశంలో ప్రజలు తిరిగి మోదీ ప్రభుత్వాని కోరుకుంటున్నారన్నారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. రాష్ట్రంలో బీజేపీ అనుకూల వాతావరణం ఉందని, మహేశ్వరం నియోజకవర్గంలో జరిగిన కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడమే దీనికి నిదర్శనమన్నారు. వచ్చే ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేవేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి, రాష్ట్ర నాయకులు సుధాకర్ శర్మ, జాతీయ నాయకులు పాపయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాములు యాదవ్,ధీరజ్ రెడ్డి, ఆర్‌కే పురం కార్పొరేటర్ ఎ.రాధాధీరజ్ రెడ్డి పాల్గొన్నారు.

కనుల పండువగా గాలి పోచమ్మ కల్యాణోత్సవం

మన్సూరాబాద్: నాగోలు డివిజన్‌లోని డబుల్ బెడ్రూమ్ ఇళ్ల సముదాయాల్లో కొలువైన గాలి పోచమ్మ అమ్మవారి కల్యాణోత్సవాన్ని ఆదివారం కనుల పండువగా నిర్వహించారు. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, నాగోలు కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్ ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు జక్కిడి మల్లారెడ్డి, జక్కిడి రఘువీర్‌రెడ్డి, భాస్కర్‌యాదవ్, జగదీష్‌గౌడ్, గాలి పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ బండెల సైదులు, కాశయ్యగౌడ్, డబుల్‌బెడ్రూమ్ సముదాయాల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు భీమ్‌రాజ్, భీమనపల్లి సిద్ధు పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

చాదర్‌ఘాట్: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎల్బీనగర్, మలక్‌పేట జోన్ల పరిధిలో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. దేశంలో ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టారని, సాంకేతికంగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప దార్శనికుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.

- ఓల్డ్‌మలక్‌పేట డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతిని నిర్వహించారు. నాయకులు బాబు శ్రీనివాస్, రాజేందర్ యాదవ్, వీరమల్లేష్, సంతోష్‌కుమార్, ప్రవీన్, సూరజ్‌యాదవ్ పాల్గొన్నారు.

చంపాపేట: రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కొత్తపేటలోని ప్రజయ్ నివాస్‌లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కార్తీక్‌రెడ్డి, దివ్య సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎల్‌బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి హాజరై రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైద్య శిబిరాన్ని ప్రారంభించారు పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కిషోర్, శ్రీపాల్, సురేందర్ రెడ్డి, రమేష్‌నాయక్, జైపాల్‌రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

- బైరామల్‌గూడ చౌరస్తాలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి నివాళులర్పించారు. అలాగే, కొత్తపేట చౌరస్తాలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి, ఎల్‌బీనగర్ రింగ్‌రోడ్డులోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి నివాళులర్పించారు.

దిల్‌సుఖ్‌నగర్: గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి తదితరులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.



ఎల్‌బీనగర్ రింగ్‌రోడ్డులోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జక్కిడి ప్రభాకర్‌రెడ్డి



బైరామల్‌గూడ చౌరస్తాలో.. నివాళులర్పిస్తున్న శ్రీపాల్‌రెడ్డి



ఓల్డ్‌మలక్‌పేటలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



గాంధీభవన్‌లో.. నివాళులర్పిస్తున్న దేప భాస్కర్‌రెడ్డి



కొత్తపేటలోని ప్రజయ్ నివాస్‌లో.. వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మల్‌రెడ్డి రాంరెడ్డి

పోచమ్మ ఆలయ పాలక మండలి కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



అమ్మవారికి పూజలు చేస్తున్న నూతన పాలక మండలి సభ్యులు

చంపాపేట: బీఎన్‌రెడ్డి డివిజన్ విజయపురి ఫేజ్-01లోని పోచమ్మ ఆలయ పాలక మండలి కార్యవర్గ సభ్యులను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా ప్రారంధ కృష్ణ, వైస్ చైర్మన్‌గా కొంగర రమేష్, ప్రధాన కార్యదర్శిగా జంగమయ్య, సంయుక్త కార్యదర్శిగా గిరీష్, కార్యదర్శి రాజు, కోశాధికారిగా బాలకృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శులుగా బాలకృష్ణ, నవీన్, సలహాదారులుగా గిరీష్, సహదేవ్, శ్రీకాంత్‌లను భక్తులు, కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన పాలక మండలి సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశారు. కాలనీవాసులు దానయ్య, అంజయ్య, బిక్షపతి, కిషన్, నరసింహ, అంజన్‌కుమార్, స్వామి పాల్గొన్నారు.